GOLKONDA PATRIKA
Hyderabad . Dn.

సంపుటి 9 ... సంచిక 243
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... శుక్రవారం
12 — 10 — 1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

Estd 1925 Reg H 4

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

మీకు కావలసినన్నీ దుస్తులను నేడే ఎన్నుకొనండి.
దసరా కొరకు
అనేక రకముల నవీన దుస్తులు.
ఇప్పుడే వచ్చినవి.
ఆర్. ఆర్. గోపాల్ క్లాత్ మర్చంట్.
పత్తర్ ఘట్టి ఫోన్: నెం. 4854.
S. S.

అగ్రరాజ్యాలలో ఒకటిగా ఇండియా పురోగమించినది

జంటనగరాలకు మంచి నీరు

ఆంధ్ర ప్రదేశ్ నాయకత్వం

శ్రీ ప్రకాశ చంద్ర శతపథి సూచన

విజయవాడ, అక్టో 11

శ్రీ ప్రకాశ చంద్ర శతపథిగారిలా సూచిస్తున్నారు:

"త్వరలోనే ఆంధ్రప్రదేశ్ నందు-తెలంగాణా ప్రాంతంలో శాసన సభకు, పార్లమెంటుకు యెన్నికలు జరుగనున్నవి- ఆంధ్రలో పార్లమెంటు యెన్నికలు హడావుడి అవుతవి- యీ సమయంలో దేశంలోని ఒక పార్టీలోని వర్గాలు, మతాలు, చీలికలు యేర్పడ్డం రాష్ట్రాభ్యున్నతికేమంత మంగళ ప్రదమునుగాదు:

బహుముఖ ప్రజ్ఞుడు, విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణమునకు సూత్రధారుడైన హైద్రాబాదు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారు ఆంధ్ర దేశ్ ప్రధానిగానూ, ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కోటం సంజీవరెడ్డిగార్ని ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా సూరంగాగారి వాంఛితము మనుసరించి ఆంధ్ర రాష్ట్ర ప్రధానిగానున్న శ్రీ వెనిగండ్ల గోపాలరెడ్డిగారిని-(యిప్పుడూ రంగాగారి అభ్యర్థి అయిన గనుక)-ఆంధ్ర ప్రదేశ్ శాసనసభా నాయకుడుగానూ వుండడం-ఆంధ్ర ప్రదేశ్ అభ్యున్నతి కొలదీ ఉపకరించగలదు- కాదా- హైద్రాబాదు ప్రధాని ప్రధానిగానూ, ఆంధ్ర ప్రధాని ఉప ప్రధానిగానూ-ఆంధ్ర) ఉప ప్రధాని శాసనసభా నాయకుడుగానూ వున్నందున అన్నికలతలూ కాటంకతలే పరిష్కారమై పోగలవు- యీ పరిష్కారం వచ్చే జనరల్ ఎన్నికల తదుపరి కూడా వుండడం మంచిది; కాదూ అనుకుంటే కనీసం జనరల్ ఎన్నికలు పూర్తి అయ్యేవరకైనా వుండడం ఆంధ్ర ప్రదేశ్ అభ్యున్నతికవసరమని నా అభిప్రాయం- మంత్రి వర్గ నిర్మాణంలో కూడా తెలంగాణాకూ, ఆంధ్రకూ 4:6 నిష్పత్తి యిదివరకు అందరూ ఆమోదించినదేగనుక ఆ ప్రకారమే జరపడం మంచిది- ఆంధ్ర ప్రదేశ్ మంత్రి వర్గంలో ఎవరెవరు వుండాలన్నది అందరి ఆమోదంతో దానం కటదే పరిష్కారమై పోతుంది- ఆంధ్ర ప్రదేశ్ కొత్తగా యేర్పడుతున్నట్టి రాష్ట్రమూ పెద్ద రాష్ట్రమూ గనుక పరిపాలనా సౌకర్యం అవసరం గనుక యెప్పుడు హైద్రాబాదు రాష్ట్రంలో వున్నట్టి ఉపముఖ్యులను కూడా నియమించడం అవసరం- దానికి కూడా 4:6 నిష్పత్తికి తెలంగాణా-ఆంధ్ర ప్రాంతాల ముఖ్య అంగీకారం తప్పనిసరి- యీ విధమైన పద్ధతివలన అన్ని కలతలూ-కష్టాలూ పరిష్కారం కాగలవని భావిస్తున్నాను."

చాకలిచే బాలుని హత్య

మల్కాపురంలో దుర్ఘటన

హైద్రాబాద్, అక్టో 11

ఆనఫ్ నగర్ పోలీసులు యిక్కడికి నాలుగుమైళ్ళ దూరాన ఉన్న మల్కాపూర్ గ్రామంలోని ఒక బావిలో ఒక ఆరు సంవత్సరాల బాలుని శవాన్ని కనుగొన్నారు. ఈ బాలుడు అక్టోబర్ 6 నుండి నగరంలో కనిపించలేదు. అనుమానం మీద పోలీసులు పండికొండ అగయ్య అను చాకలిని అరెస్టు చేశారు. అతడు తానే ఆ బాలుని బావిలోవేసి తోసానని ఒప్పుకున్నాడు. పోలీసులు కెళ్ళి దూకగా బావిలో శవం దొరికింది.

హత్యకు కారణం తెలియరాలేదు.

విద్యుచ్ఛక్తి సరఫరా

రెండవ ప్రణాళికా కాలంలో హెచ్చింపబడగలదని వెల్లడి

హైద్రాబాదు, అక్టోబర్ 11

కార్మిక పి. డబ్ల్యు. డి. శాఖ ఉపమంత్రి శ్రీ రాజలింగంగారు జంట నగరాలలో మంచి నీటి సరఫరా చాలినంతగా లేదని అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఉభయ నగరాల జనాభా కొంత హెచ్చడం తప్పనిసరి కావున మంచినీటి సరఫరా పరిస్థితి ఇంకా కొంత విషమించగలదో లేదో ఇప్పుడే ఊహించుటకువీలులేదు. హిమాయత్ సాగర్ ఉస్మాన్ సాగర్ల నీరు ఉభయ నగరాల అవసరాలకు సరిపోగలదు- కాని వచ్చిన ఇబ్బంది ఈ నీటిని శుద్ధిపరచుట సరఫరా చేయుటలోను కలదు. గత సంవత్సరం రాష్ట్ర శాసనసభరు. 47 లక్షలు ఈ నిమిత్తమై సరఫరాచేసినది. 60 అంగుళాల పెడల్పుగల కండిట్ పైప్ లైన్లు వేయుట ఫిల్టర్ బెడ్ల నిర్మాణం చురుకుగా సాగిపోతున్నది. కనీసంత సిమెంటు తక్కువ సరఫరా కానందున ఈ పని కొంచం మందగించగా భారత ప్రభుత్వం సహాయపడినది. వచ్చే ఆరునెలలలో పని పూర్తి అయి ఉభయ నగరాల నీటి అవసరము చాలావరకు పూర్తి చేయబడగలదు. ఇంకా నీటి అవసరము పెరిగిన రెండవ పంచవర్ష ప్రణాళికలో దేవరూర్ ప్రాజెక్టు కలదు అదినీటి కొరతనుతీర్చగలదు. ఉభయ నగరములకు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రస్తుతావసరముల పూర్తిచేయుచున్నది. సిటీ పవర్ హౌస్ మరియు నిజాంసాగర్ నుండి లభించుచున్న విద్యుచ్ఛక్తి ఇప్పటికి సరిపోవుచున్నను ఇంకా ముందు అవసరముల తీర్చుటకై రామగుండం థర్మల్ స్కీముకలదు. ఇంకా మున్నందు నాగార్జున, దేవరూర్ ప్రాజెక్టులు కలవు."

ఇంకాపోతు 1956లో రాష్ట్రంలోని 17 పట్టణాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయబడగలదని ఒక సెలవాగా పనులు ప్రారంభించబడుతాయని తెలిపారు.

వ్యవసాయమంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు అధిక వర్షాలవల్ల ఈ పంటకు ఖరీఫ్ పంటలకు నష్టం వాటిల్లిన జిల్లాలు ఏవో తెలిపారు. ప్రభుత్వం ఆ ప్రాంతాలలో అవసర సహాయము చేస్తున్నదని అన్నారు-

జాతీయ మూలధనంగా నవాబ్ మెహదీనవాజ్ జంగ్ సమాధానమిస్తూ 100 "టూరింగ్ స్టేషనరీ పశువైద్యశాలలు తెలంగాణాలో కలవని 60 మహారాష్ట్రలోను 29 కర్నాటకంలోను ఉన్నాయని తెలిపారు.

1955-56 లో మత్స్య పరిశ్రమ శాఖపై రు. 4,33,8 ఖర్చు జరిగి 324432 ఆదాయం వచ్చినది. ఈ సంవత్సరం అధిక వర్షాలవల్ల 450 చెరువులకు గండ్లు పడ్డాయి ఇప్పటివరకు 170 కి మరమ్మతులు చేయబడినది. వీనికిగాను రు- 64216 ఖర్చు చేయబడినది-

ఆర్థిక ప్రాతిపదికపై సూయజ్ పరిష్కారం

సిలోన్ ప్రభుత్వ ప్రతిపాదన

కొలంబో, అక్టో 11

సూయజ్ కాలువ సమస్యద్వారా ఉత్పన్నమయ్యే ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తే రాజకీయ సమస్యలు వాటంతట అవే పరిష్కారం కాగలవన్న అభిప్రాయం ప్రాతిపదికగా సిలోన్ ప్రభుత్వం ఈజిప్టు, బ్రిటన్, ఇండియాలకు ఒక లాంఛనప్రాయ ప్రతిపాదన కావించినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం లండన్‌లోఉన్న సిలోన్ ఆర్థికమంత్రి స్టేన్లీ సోజా తమ ప్రభుత్వప్రతిపాదనను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు యూజీన్ బ్లాక్, ఈజిప్టు విదేశాంగమంత్రి మహమ్మద్ ఫౌజీ, బ్రిటిష్ ఆర్థికమంత్రి మాక్మిలన్‌లతో చర్చించాడు.

ఆయన కృష్ణ మీనన్ తో కూడ మాటాడినట్లు తెలుస్తున్నది.

సూయజ్ చర్చలు

బ్రిటన్, ఫ్రాన్సు, ఈజిప్టు మంత్రుల సమావేశం

న్యూయార్క్, అక్టోబర్ 11

బ్రిటన్, ఫ్రాన్సు, ఈజిప్టు విదేశాంగ మంత్రులు నేటి ఉదయం బిక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్షెల్డుతో కలసి సూయజ్ సమస్యపై చర్చలు జరిపారు. అయితే వారిలో ఎవరూ పత్రికల వారికి ఏమీ చెప్పలేదు. ఇంతకు ముందు హామర్షెల్డు సోవియట్ విదేశాంగమంత్రి షెపిలావ్‌ను కలిశారు.

జిల్లాబోర్డుల పునర్నిర్మాణం

రాష్ట్రవిభజన సందర్భంలో

హైద్రాబాద్, అక్టో 11

హనుమదరావుగారు ప్రభుత్వం నుల్కుర్తా, మెదక్, రాయచూరు, నాందేడ్, ఉస్మానాబాద్, బీదర్ జిల్లాబోర్డులను రద్దుచేసి వాటిస్థానంలో కలక్టర్లు అధ్యక్షులుగా పునర్నిర్మించబడిన జిల్లాలకు బోర్డుల్ని ఏర్పాటుచేసినట్లు గజెట్ ప్రకటన తెలుపుతున్నది.

శాసనసభ్యులకు ముఖ్యమంత్రి విందు

హైద్రాబాద్, అక్టోబర్ 11

రాష్ట్ర విభజన సందర్భంగా నేటి రాత్రి ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణారావుగారు శాసనసభ్యులకు జూబిలీహాలులో విందుచేశారు. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ జె. వి. నర్సింగరావు, స్వామి రామానందతీర్థ కరికర ఎం. పి. లు కూడ యిందు పాల్గొన్నారు.

అసెంబ్లీనుండి సెనేట్‌కు ఎన్నిక

పుల్లారెడ్డి, వెంకట్రామారావు, అక్తర్ హుసేన్, మూసవిలు

హైద్రాబాద్, అక్టోబర్ 11

హైద్రాబాద్ శాసన సభకు చెందిన నల్గురు సభ్యులు శ్రీ జాగ పుల్లారెడ్డి (కాం), మహ్మద్ అలీ మూసవి (కాం), అక్తర్ హుసేన్ (పి.డి.ఎఫ్), కె. వెంకట్రామారావు (పి.డి.ఎఫ్) ఉస్మానియావిశ్వవిద్యాలయ సెనేట్‌కు పోటీలేకుండా అసెంబ్లీనుండి ఎన్నుకోబడినారు.

బొంబాయి కౌన్సిల్‌కు ఎన్నిక

బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు హైద్రాబాద్ శాసనసభనుండి 7గురు సభ్యులు శ్రీ ఖీంరావు శేషరావు [కాం] నానాజాధ [కాం], కంరావు చౌహాన్ [కాం], నామచంద్ కిషన్ దాస్ (కాం), విశ్వంబర రావు నాయుడేవ్ (కాం), తిలావత్ అలీ [పి. అండ్ డబ్ల్యూ], పండిట్ రావు [పి. అండ్ డబ్ల్యూ] ఎన్నుకోబడినారు. పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థి లక్ష్మణ్ పిరాజీ (పి. డి. ఎఫ్) పిక్కరే.

ముఖ్యమంత్రి జాతీయ సహాయనిధి

రాష్ట్రపు మూడు ప్రాంతాలకు పంపకం

హైద్రాబాద్, అక్టో 11

హైద్రాబాద్ ముఖ్యమంత్రి జాతీయ సహాయనిధి సమావేశం నేటి ఉదయం పబ్లిక్ గార్డెన్‌లో ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారి అధ్యక్షతన జరిగినది. నవంబర్ 1 నుండి హైద్రాబాద్ రాష్ట్రం విభజింపబడుతున్నది కావున దీని పేర మిగిలిఉన్న రు. 2 లక్షల పంచువిషయమై చర్చించబడినది.

ఈ సమావేశానికి శ్రీయుతిదద్దుజాజాయుడు, సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషను మేయర్ ముకుంద దాస్ మలానీ, శాసనసభ ప్రతిపక్ష నాయకుడు వి. డి. దేశ్‌పాండే, రెవెన్యూబోర్డు సభ్యుడు గులాం హైదర్, హైద్రాబాద్ మేయర్ బి. కిషన్‌లాల్‌లు హాజరయినారు.

ఈ మొత్తం రాష్ట్రపు 17 జిల్లాలకు జిల్లా ఒక్కంటికి రు. 10 వేల నుండి 15 వేల చొప్పున పంచబడినది. మహబూబ్‌నగర్ వద్ద జరిగిన రైలు ప్రమాద బాధితులకుగాను రు. 21 వేలు ప్రత్యేకింపబడినవి.

స్వాతంత్ర్యానంతరం అంతర్జాతీయ వ్యవహారాలలో

దాసోపలుకుబడి పెరిగినదన్న అట్లీ

ఆసియాలో కెల్లా మంచి ప్రభుత్వం ఇండియాలో ఉన్నదని వివరణ

బొంబాయి, అక్టో 11

భారతదేశం నేడు ప్రపంచ వ్యవహారాలలో చాల పలుకుబడిని సంపాదించినందుకు బ్రిటిష్ మాజీప్రధాని అట్లీ నేడు ప్రశంసించారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశం ప్రపంచంలోని ముఖ్యదేశాలలో ఒకటిగా పురోగమించినదని ఆయనన్నారు.

తనకు, లేడీ అట్లీకి బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ టౌనిసాయంత్రం టౌన్‌హాలులో చేసిన పౌరసన్మానానికి సమాధానం చెబుతున్న అట్లీ "ఇండియా ప్రజాస్వామ్య పరిరక్షణను కోరేదేశంగానూ ఆసియాలోకెల్లా ఇండియా ఉత్తమ ప్రభుత్వాన్ని కలిగిఉన్నట్లూ నేను భావిస్తాను" అన్నారు.

బొంబాయి నగరం ప్రాచ్య, పశ్చిమదేశాలకు కూడలి స్థానమని అట్లీ అభివర్ణించారు. మునిసిపాలిటీలు ఎప్పుడూ గృహసమస్యను ఎదుర్కోవలసి వస్తుందని ఆయనన్నారు.

ఈ సన్మానసభకు హాజరైన వారిలో గవర్నర్ డా॥ హరేకృష్ణ మెహతాబ్, ముఖ్యమంత్రి శ్రీ మురార్జీదేశాయ్, ప్రధాన న్యాయమూర్తి శ్రీ భాగ్లా ప్రభృతి అధికారులు అధికారులు ప్రముఖులున్నారు.

ఇంతకుముందు మేయర్ అబ్దుల్ ఖాదర్ సన్మానపత్రాన్ని చదువుతూ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని ప్రదానంచేసిన అట్లీపేరు చరిత్రలో చిరస్థాయిగా ఉంటుందన్నారు.

తనకు, లేడీ అట్లీకి బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ టౌనిసాయంత్రం టౌన్‌హాలులో చేసిన పౌరసన్మానానికి సమాధానం చెబుతున్న అట్లీ "ఇండియా ప్రజాస్వామ్య పరిరక్షణను కోరేదేశంగానూ ఆసియాలోకెల్లా ఇండియా ఉత్తమ ప్రభుత్వాన్ని కలిగిఉన్నట్లూ నేను భావిస్తాను" అన్నారు.

బొంబాయి నగరం ప్రాచ్య, పశ్చిమదేశాలకు కూడలి స్థానమని అట్లీ అభివర్ణించారు. మునిసిపాలిటీలు ఎప్పుడూ గృహసమస్యను ఎదుర్కోవలసి వస్తుందని ఆయనన్నారు.

ఈ సన్మానసభకు హాజరైన వారిలో గవర్నర్ డా॥ హరేకృష్ణ మెహతాబ్, ముఖ్యమంత్రి శ్రీ మురార్జీదేశాయ్, ప్రధాన న్యాయమూర్తి శ్రీ భాగ్లా ప్రభృతి అధికారులు అధికారులు ప్రముఖులున్నారు.

ఇంతకుముందు మేయర్ అబ్దుల్ ఖాదర్ సన్మానపత్రాన్ని చదువుతూ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని ప్రదానంచేసిన అట్లీపేరు చరిత్రలో చిరస్థాయిగా ఉంటుందన్నారు.

ఇండియాకు ఆగమనం

బ్రిటిష్ పార్లమెంటు ఎగువ సభలో ప్రతిపక్ష నాయకుడు మాజీప్రధానిఅయిన ఎర్లుఅట్లీ మూడువారాల భారతదేశ పర్యటన నిమిత్తం నిన్నటిరేతంగా నేడు లండన్‌నుండి విమానం లో యిక్కడికి వచ్చారు.

అట్లీ కార్మిక ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం యివ్వబడింది. విమానాశ్రయం వద్ద వందలాది ప్రజలాయనకు ఘనస్వాగత మిచ్చారు.

అట్లీ విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ మరొకసారి తాను ఇండియాకు రాగలిగినందుకు సంతోషిస్తున్నానన్నారు. ఈదేశంలో యిది తన నాల్గవ పర్యటనఅన్నారు.

ఇండియాలో మూడువారాలూ ఏమిచేస్తారని ప్రశ్నించగా కులాసాగా గడుపుతానని అట్లీ దంపతులన్నారు.

బొంబాయి ముఖ్యమంత్రి, మేయర్ తదితర ప్రముఖులు ఆయనకు స్వాగతమిచ్చారు. బొంబాయి పి.ఎస్.పి. నాయకులు అట్లీకి పూలమాలలు వేశారు.

రేపు అట్లీ విమానంలో బాన్పుర్ వెళ్ళి బుధవారం తిరిగివస్తారు. శనివారంనాడు ముఖ్యమంత్రి విందు దేస్తారు. సోమవారంనాడు వారు విమానంలో మద్రాసుకు బయలుదేరి వెడుతారు.

అక్టోబర్ 31ననే ప్రారంభోత్సవం

కొత్త మధ్యప్రదేశ్‌కు పండిట్ పంత్ చే

ఇందోర్, అక్టోబర్ 11

నూతన మధ్యప్రదేశ్ రాష్ట్రానికి అక్టోబర్ 31వ తేదీన ప్రారంభోత్సవం జరుగుతుందని ఎం. బి. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కన్నయిలాల్ భడివాలా నేడిక్కడ ప్రకటించారు. నవంబర్ 1 వ తేదీ మంచిరోజు కాదని జాలముంది భావించడంవలన ఈ మార్పు జరిగిందని ఆయనన్నారు.

కేంద్ర హోం మంత్రి పండిట్ పంత్ ఈనూతనమధ్యప్రదేశ్ రాష్ట్రానికి ప్రారంభోత్సవం చేయగలరని ఆయనన్నారు.

అక్టోబర్ 26 న నూతన మధ్యప్రదేశ్ కాంగ్రెసు శాసనసభ్యులంతా నాగపూర్‌లో సమావేశమై నూతన నాయకుని ఎన్నుకొంటారని ఆయన అన్నారు.

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

ప్రత్యేక సమావేశం

అక్టోబర్ 19 వ తేదీ సాయంత్రం 4 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగుతుంది.

శాంతి పథంలో ఇండియా చేస్తున్న కృషి

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు డా॥ మజా ప్రశంస

న్యూఢిల్లీ, అక్టోబర్ 10

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీఅధ్యక్షుడు డా॥ జోసెమజా నేడు శాంతిపథంలో భారతదేశం చేస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రస్తుతం వివిధ దేశాలలో గల భయాలను తొలగించడంవలననే పరిపూర్ణశాంతి సాధించబడగలదని ఆయనన్నారు.

ఐక్యరాజ్యసమితి భారతీయ శాఖ కేంద్ర ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న డా॥ ముజా శ్రీ నెహ్రూ కృషికి జోహార్లు అర్పించారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ఎంతగానోపురోగమిస్తున్నదన్నారు. శాంతిపథంలో నెహ్రూ కృషి ప్రపంచమంతటా ప్రశంసింపబడినది.

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సంస్థల కార్యకలాపాల్ని విస్తరింపజేసినప్పుడే మూడవదు మరొక మూడవది హత్య జేయడం విరమిస్తాడు. ఒకదేశం ఇతర దేశాలతో సన్నిహిత సంబంధాలతో శాంతియుతంగా ఉంటుంది. ఇండియా చీనాదేశాల సంబంధాలు సన్నిహితంగా ఉన్నవన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన డా॥ సుశీలా నయ్యర్ ఐక్యరాజ్యసమితి ఎన్నికలశాఖలో సమన్వయాంతి పరిరక్షణలో ముఖ్యపాత్రను నిర్వహించిందన్నారు.

ఐక్యరాజ్యసమితి భారతీయ శాఖ కేంద్ర ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న డా॥ ముజా శ్రీ నెహ్రూ కృషికి జోహార్లు అర్పించారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ఎంతగానోపురోగమిస్తున్నదన్నారు. శాంతిపథంలో నెహ్రూ కృషి ప్రపంచమంతటా ప్రశంసింపబడినది.

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సంస్థల కార్యకలాపాల్ని విస్తరింపజేసినప్పుడే మూడవదు మరొక మూడవది హత్య జేయడం విరమిస్తాడు. ఒకదేశం ఇతర దేశాలతో సన్నిహిత సంబంధాలతో శాంతియుతంగా ఉంటుంది. ఇండియా చీనాదేశాల సంబంధాలు సన్నిహితంగా ఉన్నవన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన డా॥ సుశీలా నయ్యర్ ఐక్యరాజ్యసమితి ఎన్నికలశాఖలో సమన్వయాంతి పరిరక్షణలో ముఖ్యపాత్రను నిర్వహించిందన్నారు.

రాష్ట్ర శాసనసభా స్పీకర్ శ్రీ కాశీనాథరావు వైద్య నిన్న సాయంత్రం శాసన సభ్యులకు విందు చేశారు.

నేపాల్ ప్రభుత్వంపై సింగ్ విమర్శ

ఆది ప్రజలకు ప్రాతినిధ్యం వహించని నామినేటెడ్ ప్రభుత్వం

న్యూఢిల్లీ, అక్టోబర్ 11

నేపాల్ యునైటెడ్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షుడు డా॥ కె. ఐ. సింగ్ నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ కొద్దిరోజులక్రితం పెకింగ్‌లో సంతకాలు చేయబడిన చైనా-నేపాల్ ఒడంబడిక నేపాల్ ప్రజలకు అశ్చర్యాన్ని కల్గించినదన్నారు.

నేపాల్ ప్రధాని టంకాప్రసాద్ చైనాకు బయలుదేరుతూ తాను మైత్రి నేటు హైదాలో అక్కడికి వెడుతున్నట్లు చెప్పారు. అక్కడ నేపాల్ ప్రజలకు యిష్టంలేని విధంగా రు. 6 కోట్ల ఆర్థిక సహాయం నేపాల్‌కు లభించేటట్లు చేసుకొన్నారు.

ప్రస్తుత నేపాల్ ప్రభుత్వం ప్రజలకు ప్రాతినిధ్యం వహించదనీ, ఆది నామినేట్ చేయబడిన ప్రభుత్వమనీ ఆయనన్నారు.

డా॥ సింగ్ నేడు ప్రధానినెహ్రూను, హోంమంత్రి పంత్‌ను కలుసుకొని నేపాల్ పరిస్థితిపై చర్చించారు. రేపాయన రాష్ట్రపతిని కలసి ఆరాధ్రి ఉత్తరప్రదేశ్‌లోని తనస్వగ్రామానికి బయలుదేరి వెడుతారు.

రు. 58 లక్షల అదనపు డిమాండ్లు

హైద్రాబాద్, అక్టోబర్ 11

రాష్ట్ర శాసన సభ నేడు 1956-57 సంవత్సరానికి గాను సుమారు రు. 58 లక్షల సప్లిమెంటరీ డిమాండ్లను, 1952-53 గాను రు. 2,10,33,449 అదనపు డిమాండ్లను ఆమోదించినది.

రాజప్రముఖ్ ఆమోదం నిర్దిష్ట కాలంలో లభించనందున 1956-57 గాను 1952-53 కు అదనపు డిమాండ్లను తిరిగి ఆమోదించవలసి వచ్చిందని ఆర్థిక మంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ వివరించారు.

1956-57 సంవత్సరానికి నేడు ఆమోదించబడిన రు. 57,54,152 సప్లిమెంటరీ డిమాండ్లు హోం, సాధారణ పరిపాలన, క్షామనివారణ ఎలక్ట్రిసిటీ, వ్యవసాయం, పబ్లిక్ వర్క్సు, కార్మిక శాఖలకు సంబంధించి ఉన్నవి.

వైద్య, ఆరోగ్య, గ్రామ పునర్నిర్మాణ, స్థానిక స్వపరిపాలన, విద్యా శాఖలకు చెందిన రు. 3,72,980 సప్లిమెంటరీ డిమాండ్లు రేపు చేపట్ట బడుతాయి.

రేపు ఉదయం 9 గంటలకు శాసన సభ తిరిగి సమావేశమౌతుంది.

న్యూయార్క్ పత్తి

న్యూయార్, అక్టోబర్ 11

ప్రారంభం	34.00
ముగింపు	34.97

ధరల పెరుగుదల వలన ప్రజలకు కలిగిన యిబ్బందులు

తొలగించడానికి ప్రభుత్వం తగు చర్యల్ని గైకొంటుందని డా॥ చెన్నారెడ్డి హామీ

హైద్రాబాద్, అక్టో 11

ఆహార, వ్యవసాయ మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో ఆహార పరిస్థితిపై జరిగిన చర్చకు సమాధాన మిస్తూ ఆహార ధాన్యాల ధరల పెరుగుదలగా ప్రజలకు కలిగిన యిబ్బందుల్ని తొలగించడానికి అన్ని విధాలైన చర్యలూ గైకొనబడుతాయని హామీయిచ్చారు. రైతుల పరిస్థితుల్ని బాగుపర్చడానికికూడ తగు చర్యలు గైకొనబడగలవని మంత్రి అన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా విషయాన్ని ప్రస్తావించి ఆహార విధానాన్ని సరిచేసి దేశంలో తగినన్ని ఆహార ధాన్యాలు నిల్వ ఉండేటట్లు ఉత్పత్తిని హెచ్చించడం జరుగుతుందని మంత్రి అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశ్‌పాండే ప్రసంగిస్తూ ధరలు పెరిగిపోయినవనీ, త్వరలో తగ్గే అవకాశం లేదనీ ప్రభుత్వం పేర్కొన్నదన్నారు. రైతులకు కూడ వెంటనే సహాయం అందాలన్నారు. కాటన్ పరిస్థితులు తలెత్తకుండా చేయడానికి శాశ్వత ప్రణాళికను రూపొందించాలనీ మూసివేయబడిన సరస ధరల పద్ధతుల్ని తిరిగి తెరవాలనీ ఆయనన్నారు.

శ్రీ కె. వెంకయ్య, వి. డి. దేశ్‌ముఖ్, రామారావు కొర్లకుంట, కేశవరావు వాఘ్మారే కూడ ప్రసంగించారు.

డా॥ చెన్నారెడ్డి చర్చకు సమాధానం చెబుతూ రాష్ట్ర కేంద్రప్రభుత్వాలవద్ద నియ్యం, గోధుమలు నిల్వ ఉన్నవి గాని జొన్నలు నిల్వలోలేవన్నారు. తమ ఆహార విధానానికి అనుగుణంగా బియ్యం, జొన్నల్ని నిల్వచేశారు. తక్కువ మొత్తాలు పనిచేటట్లు లేవని మంత్రి సమర్థించారు- గుల్బర్గా జిల్లాలో రు. 1 లక్ష మొత్తం రాష్ట్రంలో రు. 6 లక్షలు తక్కువ అమ్మబడగా పంపిణీ చేయబడినట్లు ఆయన తెలిపారు.

(ఎ. ఎన్. ఎస్.)

ఆఫ్రికా దేశాలన్నీ స్వాతంత్ర్యాన్ని పొందాలి

ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టో 11

ఆఫ్రికా దేశాలన్నీ స్వాతంత్ర్యాన్ని పొందాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్ఘాటించారు. అవి ఎప్పుడు స్వేచ్ఛనుపొందుతాయో తానుచెప్పలేననీ, ఏసందర్భంలోనైనా అవి స్వాతంత్ర్యాన్ని పొందగలవనీ ఆయనన్నారు

భారతదేశంలో పర్యటిస్తున్న ఆఫ్రికా విద్యార్థులు డా॥ ఇ. యస్, డా॥ జాన్‌సన్ గౌరవార్థం ఆఫ్రికా విద్యార్థులనుద్దేశించి ఏర్పాటు చేసినవిందులో ప్రసంగిస్తున్న ప్రధాని నెహ్రూ విదేశీ ఆధిపత్యంపై సమరాన్ని సాగించిన తదుపరి ఆసియాలోని కొన్ని దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందినవని ప్రధాని అన్నారు ఇంకనూ కొన్ని దేశాలు సమరాన్ని సాగిస్తున్నవి.

నూతనంగా స్వాతంత్ర్యాన్ని పొందినదేశాలు సమస్యల్ని ప్రస్తావించి వారు అభివృద్ధి ప్రణాళికల్ని చేపట్టాలనీ, అన్ని సమస్యలనుకలతల్ని ఎదుర్కొని పురోగమించే ప్రణాళికల్ని అనుసరించాలనీ ఆయనన్నారు.

నగరంలో జరుగుతున్న నమ్మె

పరిస్థితిలో ఎట్టిమార్పు లేదు

హైదరాబాద్, అక్టో 11

నిన్నటివరకు షుగర్ సంఘం జరుపుతున్న సమ్మెలో ఎట్టి మార్పు కాన్పించలేదు- ఈ సమ్మె ప్రారంభించబడి నేటికి ఆరవరోజులు-వివిధ శాఖలలో సమ్మె చేస్తున్నవారి సంఖ్యా వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

వాటర్ వర్క్స్ 601 మంజీరా శాఖ 116 పబ్లిక్ గార్డెన్స్ 250 పి-డబ్ల్యు-డి- వర్క్‌షాప్ 480 హైదరాబాద్ యూనివర్సల్ కార్పొరేషన్ 864.

పోలీస్ ఉపప్రధాని రాజీనామా

అస్వస్థతయే కారణమని అధికారిక వార్తా ప్రకటన

వార్సా, అక్టో 10

పోలిష్ ఉప ప్రధాని శ్రీ హిలరీ మినక్ నేడు తన పదవికోసం పోలిష్ యూనైటెడ్ కార్మిక సంఘానికి (కమ్యూనిస్టు)కూడ రాజీనామా ఇచ్చినట్లు అధికార వార్తలు తెలుపుతున్నవి.

శ్రీ హిలరీ శరీర స్వాస్థ్యంపరిగా లేకుండుటవల్ల ఇలా రాజీనామా ఇయ్యడం జరిగిందని ప్రభుత్వ వార్త ఉవాచ

సెంట్రల్ రైల్వే నోటీసు

1956 సం॥ సెప్టెంబర్ 2 వ తేదీన జడ్చర్ల- మహబూబ్‌నగర్ స్టేషనుల మధ్య నం. 565 రు డౌన్ సికింద్రాబాద్- డోర్నకల్ పాసింజర్ కు జరిగిన రైలు ప్రమాదం.

నష్టపరిహారములు

క్లెయిమ్స్ కమీషనర్, సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ పైన చెప్పబడిన రైలులో ప్రయాణము చేస్తూ గాయములవల్ల చనిపోయిన వారి విషయములోను, అస్తి నష్టపడిన వారి విషయములోను నష్టపరిహారములు విచారించెదరు. ప్రమాదము జరిగిన మూడు నెలలలోపల దరఖాస్తులు పైన చెప్పబడినవారికి స్వయముగా గాని లేక రిజిష్టరు పోస్టుద్వారాగాని అందచేయవలెను. అయితే క్లెయిమ్స్ కమీషనర్ సరియైన కారణము మీద ఏ దరఖాస్తునైనను ప్రమాదము జరిగిన ఒక సంవత్సరములోపల తనకు అందచేయుటకు అంగీకరించవచ్చును.

2. దరఖాస్తు పెట్టవలసినవిధము:-

(ఎ) గాయపడిన ప్రయాణీకుని వల్ల లేక ఏ విధమైన నష్టముపొందినవారివల్లను.

(బి) ఇట్టి వ్యక్తిచే ఈ విషయములో అధికారముగల ఏ ఏజెంటు వల్లనైనను.

లేక

(సి) ఇట్టివ్యక్తి మైనరు అయిన యెడల, అతని గార్డియన్ వల్లనైనను.

మరియు

(డి) ప్రమాదమువల్ల మరణము సంభవించిన యెడల, మరణించిన వారి పోషణలో నుండు వారివల్ల.

మరియు ఈ క్రింది వివరములు కలిగియుండవలెను.

(1) ఏ వ్యక్తికొరకు నష్టపరిహారము కోరబడినదో అట్టి వ్యక్తి ప్రమాదము జరిగిన రైలులో ప్రయాణీకుడేనా.

(2) అట్టివ్యక్తి పొందిన గాయముల వివరములు (మరణించిన వారి విషయములో, మరణించిన తేది.)

(3) గాయపడిన లేక చనిపోయిన వ్యక్తి యొక్క వయస్సు.

(4) గాయపడిన లేక చనిపోయిన వ్యక్తి యొక్క నెల ఆదాయము.

(5) రైలు ప్రమాద ఫలితముగా ఏ అంతరాయమైనను పోయిన వస్తువులైనను, నశించిన లేక క్షీణించిన యెడల అట్టివాని వివరములు.

(6) నష్టపరిహార మొత్తము.

దస్తఖత్ పదవి అభ్యర్థియొక్క పూర్తి పేరు. 1-28 జిపా పూర్తి మరు వ. 12-14 మొ; 1-52 వరకు. (కూర్పుతిథి దుర్గాష్టమి)

ఆత్మజ్ఞానము

ఆత్మజ్ఞానము లేనిది సాధకుడు త్రిగుణ తరణము చేయలేడు. ఆత్మజ్ఞానమునకు సాధన? సత్వగుణ సాధనలో ఏకరూపము కాగల అభ్యాసమే ఆ సాధన.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 అక్టోబర్ 12

శుక్రవారము

ఆహారధాన్యాలపైన కంట్రోలు

ఆహారధాన్యాల ధరల పెరుగుదలను గూర్చి క్రొత్త ఢిల్లీలో వివిధ రాష్ట్రాల అధికారులమధ్య చర్చలు మొదలైనవి. ఈ సంపాదకీయము వ్రాయునమయము వరకు ఆ చర్చల ధోరణి వెల్లడి కాలేదు. కొన్నివార్తల ప్రకారము భారత ప్రభుత్వము తిరిగి ఒక విధమైన ప్రాంతీయ కంట్రోలు విధానమును ప్రవేశపెట్టవలెనని ఆలోచించుచున్నట్లు తెలియుచున్నది. ఈ సంగతిని మద్రాసులో భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు ధ్రువపరచినారు. ఈ విధంగా ప్రవేశపెట్టదలచిన కంట్రోళ్ళ స్వరూపము పూర్తిగా నిర్ణయము కాలేదు. ఇవి ప్రాంతీయ కంట్రోళ్ళుగా నుండగలవని మాత్రము తెలియుచున్నది.

హైదరాబాదు శాసనసభలో ప్రసంగించుచు యీ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిగారు రాష్ట్రములో జొన్నలకొరత మాత్రమే యెక్కువగా కలదనియు బియ్యము, గోధుమల పరిస్థితి సంతృప్తికరముగానే యున్నదనియు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల ప్రజలు జొన్నలకు బదులుగా బియ్యము మరియు గోధుమలను ఉపయోగించుటకు సంసిద్ధులైనచో ఆ ప్రాంతాలలోకూడ ఆహార పరిస్థితిని గూర్చి ఆందోళన పడవలసిన అవసరము లేదనియు చెప్పడిగా వించిరి. అంతేకాక ధాన్యాల ధరలు తగ్గు ముఖము పట్టగలవనికూడ ఆశించిరి.

తిరిగి కంట్రోలు విధానము ప్రవేశపెట్టుటకు ముందు చాల జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయాలుతీసుకొనుట అవసరము. మన దేశములో కంట్రోళ్ళ అనుభవము చాల భయంకరమైనదిగా నుండెను. రెండవ ప్రపంచయుద్ధ సందర్భము నదేశములోని ఆహార పదార్థాలను యుద్ధముకొరకు ఎగుమతి చేయవలసిన ఆవశ్యకత ఫలితముగా కలిగిన లోటును నివారించుటకు అప్పటి ప్రభుత్వము కంట్రోళ్ళను ప్రవేశపెట్టియుండెను. ఆ కంట్రోళ్ళ అనుభవము ప్రజలకు బాగుగా కలదు. అందుచేత తిరిగి కంట్రోళ్ళ ప్రవేశము అనగానే ప్రజలు ఆందోళన నెందుట సహజము. కంట్రోళ్ళతోపాటు అవినీతి, చీకటి మార్కెటు, వ్యయప్రయాసలు, ఇబ్బందులు, చిక్కులు, బాధలు మనముందు ప్రత్యక్షమగుచున్నవి. అసలు కంట్రోళ్ళ ఆవశ్యకత ఇప్పుడు కలదా లేదా యనునది బాగుగా ఆలోచించవలసిన సంగతి.

ఇప్పుడు మన దేశమునుండి యుద్ధ అవసరాలకొరకు ఎగుమతి చేయవలసిన ఆవశ్యకత లేదు. అమెరికా, బర్మా మొదలైన విదేశాలనుండి ఆహార ధాన్యాలు మన దేశమునకు దిగుమతి యగుచున్నవి. అందుచేత కంట్రోళ్ళ అవసరము లేకనే ఆహార పరిస్థితిని అదుపులోనికి తీసుకొని వచ్చు ప్రయత్నాలు జరుగుట ముఖ్యము.

కంట్రోళ్ళు మన దేశము యొక్క నైతికస్థాయిని అధోగతి పాలుజేసి, ప్రజలకు దుర్భరమైన చీకాకును కలిగించిన సంగతి అందరికి తెలిసినదే. ఈ కంట్రోళ్ళ బాధనుండి ప్రజలను విముక్తులను గావించవలెనని గాంధీ మహాత్ముడు పలుమారు ఉద్ఘాటించియుండిరి. అప్పుడు మద్రాసు ముఖ్యమంత్రిగా నుండిన శ్రీ రాజగోపాలాచార్యులవారు తమ రాష్ట్రమున యీ కంట్రోళ్ళ తొలగింపును స్థైర్యముతో ప్రారంభించిరి. అప్పుడు భారత ప్రభుత్వ ఆహారశాఖామంత్రిగా నుండిన కీ॥ శే॥ రఫీఅహ్మద్ ఖిద్వాయి దీనిని గమనించి మొత్తము భారత దేశములోనే కంట్రోళ్ళను రద్దు గావించిరి. ఈ విధముగా కంట్రోళ్ళ రద్దు దేశానికి మేలుగా వించినదన్న సంగతి అందరికి తెలిసిన విషయమే. ఇటువంటి పరిస్థితిలో తిరిగి యేవిధమైన కంట్రోళ్ళు ప్రవేశపెట్టదలచినప్పటికిని దానికి ముందు బాగుగా ఆలోచించి సరియైన నిర్ణయాలు తీసుకొనవలసిన బాధ్యత కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలమీద కలదు.

మొరాకోలో అమెరికా ప్రథమ రాయబారి

వాషింగ్టన్, అక్టో 11

మొరాకోకు మొట్టమొదటి అమెరికా రాయబారి తన యోగ్యతా పత్రాలను సమర్పించారు. దీనితో, మొరాకో, అమెరికాలకు మధ్య ఒకజీన్నర శతాబ్దాలకు పైగా-, 169 సంవత్సరాలుగా- వున్న మైత్రి విశిష్టత కొంచెంది.

శుక్రవారంనాడు సాయంత్రం సుల్తాన్ బిన్ మహమ్మద్ సౌధంలో రాయబారికి మెడిక్ డబ్ల్యు. కేసన్ తన యోగ్యతా పత్రాన్ని సుల్తాన్‌కు సమర్పించారు. ఈ సమర్పణోత్సవం చాలా వేడుకగా జరిగింది. అమెరికా రాయబార కార్యాలయంవారు, రాబట్, టాంజియర్, కాసబ్లాంకాలోని కాన్సులేట్ ఉద్యోగులు ఆయనకంటె వచ్చారు. మొరాకో రాజరిక ప్రభుత్వప్రతినిధి అహమ్మద్ బెన్నాని రాయబారిని సింహాసనపు గదిలోనికి కొంటెపెట్టుకు కెళ్ళారు.

మ్యూజియంల మహత్తర పాత్ర

ఆధునిక జీవితంలో:

భారత దేశంలో యీనాడుగల వివిధ మ్యూజియంలలో, కడవటి వారికి భవనాల విషయంలో చక్కని నడుపాయాల చర్చించ బడ్డాయి- మ్యూజియంల నిర్మాణానికి సంబంధించిన ఆధునిక ప్రయోగాలను బట్టి మొదట్లో నెలకొల్పబడిన మ్యూజియంలకు నక్రమమయిన భవనాలు లేవని చెప్పాలి.

మొదట్లో మ్యూజియంను ఏర్పాటు చేయడానికి ఏదో ఒక పెద్ద భవంతి తేలికగా దొరికితే చాలు అనుకొని, ఏ పాత ఇల్లయినా సరే, దొరికితే అందులో మ్యూజియంలను ఏర్పాటు చేయడం జరిగింది. అందువల్ల ఆ భవనాలలో అత్యుత్తమ సంపదనైనా సక్రమంగా ప్రదర్శించడానికి అవకాశాలు లేకపోయాయి. ఉదాహరణకు లక్నోలోని మ్యూజియంను చూడండి- సరైన భవనం లేక, మ్యూజియం రెండు విడివిడి భవనాలలో ఏర్పాటు చేయబడింది అట్టి పురాతన భవనాలలోగలకొన్ని మ్యూజియంలు యిటీవల నిర్మించబడిన క్రొత్తభవనాల లోకి మార్చబడ్డాయి.

అలహాబాదులోని మునిసిపల్ ఆఫీసులోని ఒక మామూలు చీకటి కోణంనుంచి యిప్పుడు అత్యాధునిక పద్ధతులలో నిర్మించబడిన భవనంలోకి మార్చబడింది- కాశీ విశ్వవిద్యాలయంలోని భారత కళా భవన మ్యూజియం సరికొత్తభవనం నిర్మించబడింది. రాయపూర్‌లోని మ్యూజియంకు కూడ ఒక చక్కటి భవనం నిర్మించ బడింది- మథురలోని మ్యూజియంకూడ సువిశాల మయిన భవనం నిర్మించబడింది. మద్రాసులోని మ్యూజియం బ్రహ్మాండమైన ఆవరణ గలిగిన అందమయిన భవనంలో వున్నది.

భవన నిర్మాణ ప్రణాళిక

మ్యూజియంలు వుండే భవనాలు నిర్మించడానికి క్రమబద్ధమైన ప్రణాళికలు తయారు చేయాలి. వివిధ రకాల వస్తువులను ప్రదర్శించడానికి అనువైన గ్యాలరీలు వుండాలి- అవి లేకపోతే మిగతాహంగులన్నీ వున్నా ప్రయోజనం లేదు. అంతేగాక మ్యూజియాన్ని పెంపొందించడానికి అవకాశాలుగల భవనాలు ఉండాలి ఉదాహరణకు భారత జాతీయ మ్యూజియం ప్రాచ్య దేశాలన్నింటిలో కొత్తదైనా, సరైన వసతులు లేని భవనంలో వుంది. క్రమబద్ధమైన ప్రణాళిక ప్రకారం నిర్మించబడే మ్యూజియం భవనంలో, ప్రయోగ కేంద్రం వుండాలి. సిబ్బందీ పని చేసుకోడానికి తగిన వీలు వుండాలి. మద్రాసులోని మ్యూజియంలో అపర్యాప్తమయిన ఏర్పాటు చేయబడ్డాయి, వాటితోపాటు ఒక గ్రంథాలయం వుండి-

విద్యార్థులకు అత్యధిక ప్రయోజనాలను చేకూరుస్తున్న దీ కూడ మద్రాసు మ్యూజియమే. విద్యార్థులు అతి తరచుగా ఆ మ్యూజియంకు వెళ్ళి, పాఠ్య గ్రంథాలలో చదివే అనేక విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకొంటారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు అక్కడి వస్తువులను చూచి తమ విజ్ఞానాన్ని పెంపొందించు కుంటున్నారు. భారత జాతీయ మ్యూజియంలోని పురావస్తుశాఖ అనేక విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులను, అధ్యాపకులను విశేషంగా ఆకర్షిస్తున్నది.

ప్రచురణ కార్యకలాపాలు

పరిశోధనలకు సంబంధించిన విషయాలను ప్రచురించడం మ్యూజియంల ప్రత్యేకకర్తవ్యాలలో ఒకటి- డాక్టర్, శ్రీవలీ చేసిన అనిల కృషివల్లనే మిగతా అన్ని మ్యూజియంలకంటె మద్రాసు మ్యూజియంకు పరిశోధనలకు సంబంధించిన ప్రచురణలలో అగ్రస్థానం లభించింది. డాక్టర్, హెచ్. గోయిల్సు ధర్మమా అంటూ బరోడా మ్యూజియం ఒకవార్తా సమీక్షనుప్రచురిస్తున్నది- ఇటీవల మ్యూజియంకొరకు సేకరించబడిన వస్తు సంపదను గురించి ఒక గ్రంథం ప్రచురించ బడింది. బొంబాయిలోని ప్రిన్సు ఆఫ్ వేల్సు మ్యూజియం కూడ ఒక వార్తా వాహినిని ప్రచురిస్తున్నది. భారత జాతీయ మ్యూజియం కూడ ప్రచురణ కార్యకలాపాలను తిరిగి ప్రారంభించింది. డాక్టర్ ఆండర్సన్ రచించిన జంతుజీవశాలాన్ని గురించి, జెసి రోడెర్సు నాణెములను గురించి చేసిన రచనలు ప్రముఖంగా పేర్కొనదగ్గవి "పురావస్తు శాఖకు మార్గదర్శి" అనే గ్రంథం రెండు సంపుటాలలో ప్రచురించబడింది.

ప్రిన్సు ఆఫ్ వేల్సు మ్యూజియం లలిత చిత్రకళా విభాగంలో అనేక ముఖ్యమయినవి వున్నా కేంద్ర ఆసియా పురావస్తు పరిశోధనశాల తప్ప యింకేయితర మ్యూజియం వాటిని గురించి పుస్తకప్రచురణను చెయ్యలేదు- ప్రఖ్యాత చిత్రకారుడు అవనీంద్రనాథ్ టాగూర్ శాలివిశాలను గురించి భారత జాతీయ మ్యూజియం యిటీవలే ఒక గ్రంథాన్ని ప్రచురించింది.

క్యూరేటర్ల విధులు

మ్యూజియంకు క్యూరేటరు ప్రాణంవంటివాడు. మ్యూజియం యొక్క అభివృద్ధి అయనమీద ఆధారపడి ఉంటుంది. ఇటు ప్రజలకు అటు పాలకులకు అయన అవాబుదారీ వహించాలి- విజ్ఞానార్థం వచ్చేవారికి అయన విషయ వివరణచేసి, వారి సందేహాలను తీర్చగల శక్తి గలిగి వుండాలి. మ్యూజియంను ఆదర్శప్రాయమయిన విజ్ఞాన, కళా కేంద్రంగా రూపొందించి, సర్వహిత పథకాలను అమలుపరచవలసిన బాధ్యతఅయనమీదే వున్నది-

క్లెయిమ్స్ కమీషనర్

బి. బి. ఘాటే నియామకం

హైదరాబాద్, అక్టో 11

సిటీ సివిల్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. జి. ఘాటే క్లెయిమ్స్ కమీషనర్‌గా పదవిని స్వీకరించారు సెప్టెంబర్ 2వ తేదీన మహబూబ్‌నగర్ సమీపంలో జరిగిన రైలుప్రమాదంలో నష్టపడి మరియు మరణించిన వారి క్లెయిముల విచారింపగలరు- ఈ ప్రమాదంలో 122 మంది మరణించిన సంగతి మీ దృష్టులు ఎరుగుదురు.

సికింద్రాబాద్ సెషన్స్ జడ్జిగా రాష్ట్రపతి స్థానే ఘాటే నియమింపబడగలరని తెలుస్తున్నది.

కాలేజీలకు గ్రాంట్లు

5 లక్షలు మంజూరీ

హైదరాబాద్, అక్టో 11

గత 6 నెలల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో స్థాపించబడిన 10 కళాశాలలకు హైదరాబాద్ ప్రభుత్వం 5 లక్షల వరకు గ్రాంట్లు ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఇంతేకాక ప్రీయూనివర్సిటీ తరగతులను స్థాపించేందుకు ప్రస్తుతంఉన్న 9 కళాశాలలకు ఒక్కొక్క దానికి రు. 22,000 చొప్పునకూడా గ్రాంట్లు ఇవ్వబడ్డాయి.

సూయజ్ సమస్య: బ్రిటన్ జంకదు

ఆర్థికమంత్రి మాక్మిలన్ తెలివిడి

లండన్, అక్టో 11

బ్రిటిష్ ఆర్థికమంత్రి హారల్డ్ మాక్మిలన్ మాన్చెస్టర్‌లో ఒక సమావేశమందు ప్రసంగిస్తూసూయజ్ సమస్య సమాన ప్రాతిపదికపై పరిష్కారం కావడంకోసం తన విధానాను నిర్వహిస్తుందనీ సూయజ్ సమస్యదృష్ట్యా తీసుకోబడిన సైనికపుటేర్పాట్లవల్ల బ్రిటిష్ ఆర్థిక విధానం ఏమాత్రం దెబ్బతినబోదని అన్నాడు.

ఈ సూయజ్ వ్యవహారం ఎలా తేలుతుందో- దాని మీదనే పాశ్చాత్య రాజ్యాల జీవితాలు ఆధారపడి ఉంటాయి- ఈ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం ఎటువంటిబాధ్యతలకైనా వెనుదీయదు అని కూడా హారల్డు మాక్మిలన్ అన్నాడు- అయినా సూయజ్ సమస్యవల్ల బ్రిటిష్ ప్రభుత్వంపై ఆర్థికభారం అధికంగానే పడగలదని అతడన్నాడు.

హైదరాబాద్‌కు నవంబర్‌లో శ్రీ కృష్ణమీనన్ రాక

హైదరాబాద్, అక్టోబర్ 11

నవంబర్ నెలలో ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు స్నాతకోపన్యాసమిచ్చుటకు కేంద్రమంత్రి శ్రీ కృష్ణమీనన్ వచ్చినట్లయితే వారికి పౌరసన్మానపత్రమును సమర్పించవలసినదిగా మునిసిపల్ కౌన్సిలర్ సయ్యదు హామీదుల్లా ఖాదరి మునిసిపల్ కార్పొరేషన్‌ను కోరినారు.

బెంగుళూర్లో పి.యస్.పి. తృతీయ సమావేశం

ఎన్నికల ఒప్పందాలు ఆదిగాగల విషయాలన్నీ చర్చకు రాగల వైనం

న్యూఢిల్లీ, అక్టో 11

ప్రజాసోషలిస్టుపార్టీ తృతీయ జాతీయసమావేశం నవంబరు 25 నుండి 28 తేదీలలో బెంగుళూరులో జరుపబడానికి కేంద్ర కార్యనిర్వాహక వర్గం నిశ్చయించుకున్నట్లు పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఈసమావేశానికి పి.యస్-పి-పార్టీ చైర్మెన్ శ్రీ గంగాశరణ్ సిన్హా అధ్యక్షతవహిస్తారు. సమావేశంలో పాల్గొనడానికి సుమారు 1000 మంది ప్రతినిధులు వివిధ రాష్ట్రాలనుండి హాజరవుతారు. నవంబర్ మొదటితేదీనుండి 10 వరకు బొంబాయిలో సమావేశమైనున్న ఆసియా సోషలిస్టుసమావేశానికి హాజరుకాగల ప్రముఖ విదేశ సామ్యవాదులు బెంగుళూరు సమావేశంలోకూడ పాల్గొంటారని విశ్వసించబడుతుంది. బెంగుళూరులో జరగు సమావేశం పార్టీచరిత్రలో ఒక ప్రముఖఘట్టంగా విశాదిల్లగలదని ఊహించబడుతుంది. ఈసమావేశంలోనే పి-యస్-పి- భావికార్యనిర్వహణ విధానమును ఇదమిత్థంగా నిర్ణయించబడవలసియున్నది. కార్యక్రమవిధానం, ఇతర పార్టీలతో ఎన్నికల ఒప్పందాలు మున్నగువిషయాలు అతిగాగల అన్నిటిపై సమగ్రచర్చలు జరిగి ఒక నిర్ణీత నిర్ణయానికి రావడం జరుగగలదు. ఇటీవల పి.యస్-పి- కార్యనిర్వాహకవర్గం బొంబాయిలో నిర్ణయించుకున్న అంశాలకే ఆమోదంలభించగలదని అందనాశేయబడుతున్నది.

బొంబాయి నిర్ణయానుసారం పి-యస్-పి- రానున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెసుతోను, కమ్యూనిస్టులతోను, మతసంబంధంగలపార్టీలతోను ఎన్నికలఒప్పందం కుదుర్చుకోదని విశ్వసించబడుతుంది. అత్యవసర సమయాలలో కేంద్రకార్యవర్గం ఆయాప్రాంతాలలో ప్రతిపక్షాలతో ఎన్నికల ఒప్పందాలు కుదుర్చుకొనడానికి అధికారంకలిగి ఉంటుందని కార్యనిర్వాహకవర్గం నిశ్చయించియుండెను. పి-యస్-పి-కాన్ఫరెన్సు ఎజెండాలో (1) కాంగ్రెసుప్రభుత్వపాత్ర (2) పి-యస్-పి- కార్యనిర్వాహక విధానం (3) రెండవపంచవర్ష ప్రణాళిక (4) అంతర్జాతీయపరిస్థితి (5) కాంతిభద్రతలను కాపాడుటకు కాంగ్రెసుప్రభుత్వం అవలంభిస్తున్న విధానం (6) ప్రభుత్వపక్షంలో నియంతృత్వపోకడల ఔద్ధత్యం (7) చేతివృత్తులు (8) వ్యవసాయపర్యవేక్షణ మొదలగు అంశాలకు ప్రముఖపాత్ర ఇవ్వబడుతుంది.

ఈసమావేశంలోనే నూతనకార్యకర్తలను, జాతీయ కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకోవడంజరుగుతుంది.

నగర సివిల్ కోర్టు చీఫ్ జడ్జి శ్రీ బి. ఘాటే జడ్చర్ల రైలుప్రమాదానికి సంబంధించిన క్లెయిమ్సు విచారించేందుకుగాను క్లెయిమ్స్ కమీషనరుగా పదవిని స్వీకరించారు-

విమాన ప్రమాదం

లండన్, అక్టోబర్ 11

రాయల్ విమానదళానికి చెందిన 'నెప్చ్యూన్' అను విమానం గతరాత్రి స్కాట్లాండ్ భూభాగంపై ఎగురుతుండగా అగ్ని రగిలి ప్రేలిపోయినది. ఇందు తొమ్మండుగురు కలరు.

విమాన యంత్రాంగంగాదారు దీనిలో ఎవరూ బ్రతికి బయటపడినట్లు కానరావడంలేదని విమానం కూలిపడిన ప్రాంతంలో నాలుగు శవాలు దొరికినవని మిగతా అయిదుగురి జాడతెలియడంలేదని ఒక ప్రకటనచేశారు.

గ్రామ కొట్లాట

అహ్మదాబాద్, అక్టో 11

ఒక వ్యక్తిపై దాడిచేయాలన్న ఉద్దేశంతోకూడిన ఒక సమూహాన్ని తార్కదోలడానికాగాను హరిజనులోని గోలులావ్ గ్రామపు పోలీసు పటేల్ గాలిలోకి అయిదు రౌండ్లు కాల్చాడు.

రెండు వర్గాలమధ్యఉన్న ఒక పాత పోట్లాటకు సంబంధించి యీ కల్లోల పరిస్థితి ఏర్పడింది. ఒక వర్గం వారు పేట్రేగి ఒక వర్తకుని ఇంటిపై పడ్డారు. పోలీసు పటేల్ వెంటనే వెళ్ళి గాలిలోకి కాల్చి జనాన్ని చెదరగొట్టాడు.

హైదరాబాద్ పురపాలక సంఘము

తేది॥ 10-10-1956.

